## నేడు మల్దకల్‌లో ఎమ్మెల్యే పర్యటన

మల్దకల్, నవంబర్ 1 : ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి పర్యటిస్తారని ఎంపీపీ రాజారెడ్డి తెలిపారు. మండలంలోని బూడిద పాడులో ఉదయం 7గంటలకు ప్రారం భమవుతుందన్నారు. అలాగే అమర వాయి సద్దలోనిపల్లి, మంగంపేట, అడవిరావుల చెర్వు, నేతువానిపల్లి తండా, నేతువానిపల్లి, ఉల్గెపల్లి, దాస ర్పల్లి, మేకల సోంపల్లి, బిజ్వారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహి స్తారన్నారు. మండలంలోని బీఆర్‌ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమా నులు పాల్గొనాలని కోరారు.

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల టౌన్, నవంబర్ 1 : విద్యార్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకో వాలని ఎంఏఎల్‌డీ కళాశాల ప్రిన్సిపాల్ కలందర్‌భాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో బుధవారం ఇంగ్లిష్ ఇంప్రూ వింగ్‌స్కిల్స్ కార్య క్రమాన్ని నిర్వ హిం చారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించి మాట్లా డారు. ఇంగ్లిష్ కమ్యూని కేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడం ద్వారా ఎంతో మేలు చేకూరు తుంద న్నారు. రాబోయే జాబ్‌డ్రైవ్‌కు విద్యార్థులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇంగ్లిష్‌పై ప్రతి విద్యార్థికి పట్టు ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, అధ్యాపకులు కృష్ణమూర్తి, మంజులత, మనో జ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ




ఉపాధి పనులపై విచారణ చేస్తున్న డీఆర్‌డీవో ఉమాదేవి

మల్దకల్, నవంబర్ 1 : మండలంలో 12వ విడత ఉపాధి హామీ పథకంలో 2022 ఫిబ్రవరి నుంచి 2023 మార్చి వరకు చేపట్టిన పనులకు గానూ బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్‌డీవో ఉమాదేవి అధ్యక్ష్యతన సామా జిక తనిఖీ చేప ట్టారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు బహిరంగ విచారణను కార్యాలయానికే పరిమితం చేశారు. ఈ సమావేశానికి ప్రజా ప్ర తినిధులు, ప్రజలు హాజరు కాలేదు. దీంతో ఎంపీడీవో, ఉపాధి సిబ్బంది, గ్రామాల్లో విచారణ చేపట్టిన సామా జిక విచారణ అధికారులతో నిర్వ హిం చారు. ఈ సందర్భంగా మొత్తం 25 గ్రామ పంచా యతీల్లో మొత్తం రూ.4కోట్ల 23ల క్షల పనులు చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏఆర్‌పీ అనీల్ కుమార్ నేతృత్వంలో డీఆర్‌పీలు ఆంజనేయులు, ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామాల్లో చేసిన పనులపై విచారణ నిర్వహిం చారు. ఈ తనిఖీల్లో ఐదుగురు టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా రూ.1,698 రికవరీ చేయగా, నలుగురు టెక్నికల్ అసిస్టెం ట్లకు రూ.18,500 ఫైన్‌ను విధిం చారు. సమావేశంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఏపీవో శ్రీని వాసులు, ఎస్‌ఆర్‌పీ అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూరాలకు స్వల్పంగా వరద

ధరూరు, నవంబర్ 1 : ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి యధావిధిగా స్వల్పంగా వరద కొన సాగుతున్నది. ఇన్‌ఫ్లో 2వేల క్యూసెక్కులకు గానూ అవుట్‌ఫ్లో 2,517 క్యూసెక్కులుగా నమోదైంది. నెట్టెం పాడు లిఫ్టునకు 750 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎడమ కాల్వ ద్వారా 920 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 731 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 6.401 టీఎం సీలకు ప్రస్తుతం 2.694 టీఎం సీల నీటిమట్టం ప్రాజెక్ట్‌లో నిల్వ ఉన్నది.

## వ్యాధి నివారణ టీకాల పంపిణీ

కేటీదొడ్డి, నవంబర్ 1 : గొర్రెలు, ఆవులు, గేదెలకు రోగ నివారణ టీకాలు వేయిం చుకో వాలని పశువైద్య సహా యకుడు వెంకటేశ్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం గొర్రెలకు ఉచితంగా రోగ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు టీకాల కోసం సమా చారం ఇవ్వాలని కోరారు. కార్య క్రమంలో గోపాలమిత్ర ఎ.వెంకటేశ్ ఉన్నారు.

## భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

కేటీదొడ్డి, నవంబర్ 1 : భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో బుధవారం చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ధరూర్ మండలంలోని నీలిప ల్లికి చెందిన కుర్వ వీరేశ్(25) ఇర్కిచేడు గ్రామానికి చెందిన సంగీతకు సంవత్సరం కిందట వివాహమైంది. బతుకు దెరువు కోసం హైదరా బాద్‌లో పండ్ల వ్యాపారం చేసుకునే వారు దసరా పండుగ సందర్భంగా సొంత గ్రామం నీలిప ల్లికి వచ్చారు. అక్కడ నుంచి సంగీతను ఆమె తల్లిదండ్రులు పండుగకు పుట్టింటికి తీసుకెళ్లారు. పండుగ అయిపో యాక హైదరా బాద్‌కు వెళ్తామని సంగీత తల్లిదండ్రులను మంగళవారం కుర్వ వీరేశ్ అడిగాడు. ఇందుకు వారు పాపకు 5నెలల గర్భం కాబట్టి డెలివరీ అయ్యే వరకు ఇక్కడే ఉండాలని అత్తామామలు చెప్పారు. దీంతో అక్కడి నుంచి వెళ్లిన వీరేశ్ కని పిం చక పోవ డంతో కేటీదొడ్డి పోలీస్‌స్టేషన్‌లో వీరేశ్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. బుధవారం కొండా పురం గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకొని కని పిం చాడు స్థానికులు పోలీసులకు సమా చారం ఇవ్వగా, ఘటనా స్థలానికి వెళ్లి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవా ఖానకు తర లిం చారు.

# ఆలోచించి ఓటు వేయాలి

- కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయం
- ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి
- కేటీదొడ్డి మండలంలో ముమ్మరంగా ప్రచారం



ఎన్నికల ప్రచారంలో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

కేటీదొడ్డి, నవంబర్ 1 : 60ఏండ్ల గోస తీర్చి నియో జకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపిన బండ్ల కృష్ణమో హన్‌రెడ్డిని ప్రజలు మరో సారి ఆదరిస్తే మరింత అభివృద్ధి సాధ్యమ వుతుందని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. మండలంలోని కొండా పురంలో ఆమె బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించగా, అందరికీ అండగా ఉండి అభివృద్ధిలో భాగస్వామి అయ్యారన్నారు. ప్రభుత్వ పథకాలు అన్ని కుటుంబాలకు అందేలా చూసుకు న్నారని తెలిపారు. గద్వాల నడిబొడ్డున రూ.5లకే పేద ప్రజలకు భోజనం అందిస్తున్నారన్నారు. పేద విద్యార్థులు పోటీ పరీక్షల కోచిం గ్‌కు వెళ్ల డానికి ఇబ్బంది పడుతున్నారని గమనించి గద్వాలలో కేసీఆర్ పేరుతో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి ప్రోత్సహిం చారని గుర్తుచేశారు. ప్రభుత్వపరంగానే కాకుండా వ్యక్తిగతం గానూ సేవా కార్య క్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో మళ్లీ గెలిపిం చాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడితే రైతుబంధు ఎకరానికి రూ.16వేల వరకు వస్తుంద న్నారు. కొందరు స్వార్థ రాజకీయాల కోసం, పదవి కోసం పాకులా డుతున్నారని, వారిని నమ్మితే నట్టేట మునగడం ఖాయమన్నారు. కుల పిచ్చి అంటగట్టి మాయమా టలు చెబుతూ రాజకీయ పబ్బం గడుపుకో వాలని చూస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేర న్నారు. ఓటుతో బుద్ధి చెప్పి తరిమికొ ట్టాలని పిలుపుని చ్చారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేప ట్టామని, ప్రజలు అభివృద్ధిని చూసి ఆద రిం చాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైఎస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణవేణి, బీఆర్‌ఎస్ మండలా ధ్యక్షుడు ఉరుకుంద, ఉపా ధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు హనుమంతు, సర్పం చుల సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, వాల్మీకి సంఘం మండలా ధ్యక్షుడు టీచర్ గోవిందు, నాయకులు చక్రధర్‌రావు, శేఖర్‌రెడ్డి, రాజేశ్, భీంరెడ్డి, గోపి, యుగేంద ర్‌గౌడ్, నజీర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌వి నీతిమాలిన రాజకీయాలు



మాట్లాడుతున్న సర్పంచ్ చిన్నరాములు

గద్వాల, నవంబర్ 1 : గద్వాల నియో జకవర్గంలో కాంగ్రెస్ ఓడిపో తుందనే భయంతో బలవంతపు చేరికలు చేపడుతున్నారని, నీవు మాకుల పోడవు మా వెంటే ఉండాలని చెప్పి ఇష్టం లేకున్నా బలవంతంగా కండువా వేసి మావాడు అని చెప్పుకునే ప్రయత్నం చేశారని ఉలిగేపల్లి సర్పంచ్ చిన్నరాముడు ఆరో పిం చారు. కాంగ్రెస్‌లో చేరను బీఆర్‌ఎస్‌లోనే ఉంటానని తెగేసి చెప్పి తిరిగి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి సమ క్షంలో పార్టీలో చేరారు మల్దకల్ మండలం ఉలిగేపల్లి సర్పంచ్. ఈ సందర్భంగా బుధవారం సర్పంచ్ చిన్నరాముడు విలేకరులతో మాట్లాడారు. మంగళవారం రాత్రి బలవంతంగా ఒత్తిడి చేసి కండువాలు కప్పినట్లు చెప్పారు. వీరు చేస్తున్న కుల రాజకీయాల వల్ల గ్రామాల్లో గొడవలకు దారితీసే అవ కాశం ఉందని చెప్పారు. ఇన్ని రోజులు లేని కులాలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా అని ఆయన కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిం చారు. ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్‌ఎస్‌లో నాలు గేండ్లుగా పదవి అనుభవిం చిన సమ యంలో కులం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మీ స్వార్థం కోసం గ్రామాల్లో తిరుగుతూ కుల రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. తాను బీఆర్‌ఎ స్‌లో ఉంటానని ఎమ్మెల్యే కృష్ణమో హన్‌రెడ్డి గెలుపు కృషిచేస్తానని చెప్పారు. సమా వేశంలో జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రా ములు, సత్యంరెడ్డి, విక్రమసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల చైతన్యంలో యువత పాత్ర కీలకం



మాట్లాడుతున్న ఎస్సై శివానందన్‌గౌడ్

ధరూరు, నవంబర్ 1 : ప్రజా స్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని ఎస్సై శివానందన్‌గౌడ్ అన్నారు. షీటీం, పోలీసు కళాజాత బృందం ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు సీ-విజిల్ యాప్, ఎన్నికల కోడ్ నియమావళిపై అవగ హన కార్యక్రమం నిర్వ హిం చారు. పెద్దపాడులో నిర్వ హించిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమీషన్ నియమావ ళిని ప్రతిఒక్కరూ పాటించాల న్నారు. ప్రశాంత వాతావరణంలో చైతన్యవంతంగా ఓటు హక్కును వినియో గిం చుకో వాలని పౌరులకు సూచించారు. రూ.50వేలకు మించి నగదు సర ఫరా చేయరాద న్నారు. ఎన్నికల కమిషన్ సూచనలకు మించి నగదు, బంగారం తరలిస్తే వాటికి సంబం ధించిన రషీదులు, బిల్లులు చూపించాల న్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాధమ్మ, హన్మంతు, కృష్ణ, రామాంజనేయులు, పోలీసు, కళాజాత బృందం పాల్గొన్నారు.

JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING
Dharmapur, Mahabubnagar (ICET Code : JPNE) Web : www.jpnce.ac.in
TSICET - 2023 - MBA & MCA SPOT ADMISSIONS ON 04-11-2023 will be conducted for the left over vacancies as per the guidelines of Convenor, TSICET - 2023 (Admns). Tuition Fee for MBA Rs.45,000/- and for MCA Rs. 27,000/- plus Admn & Univ. Fee Rs.5,500/-
For further details Contact :8886680025/12
Date:01-11-2023 PRINCIPAL

VIVEKANANDA COLLEGE OF COMPUTER SCIENCES (VKSD)
Approved by AICTE, Recognized by Govt. of T.S. Affiliated to Palamuru University
Shadnagar, Ranga Reddy (Dist) PIN: 509216.
Tel: 9866958815, 9866957188. Email : vksd.pu@gmail.com
NOTIFICATION FOR ADMSSIONS INTO MBA SPOT ADMISSION AND CATEGORY " B " SEATS 2023-24
Applications are available in the college office on all working days from 9.00 AM to 5.00 PM the last date for the submission of filled application is 04-11-2023 along with Original certificates Tution fee is RS.30,000/-
Sd/- PRINCIPAL

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

BUSINESS OFFER
★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-AII

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE
★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794